# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 316 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.11.03.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## చాంపియన్స్ ట్రోఫీ విజేత భారత్




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 10

ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం. 4 వికెట్ల తేడాతో గెలిచిన టీమిండియా. స్కోర్లు: న్యూజిలాండ్ 251/7, భారత్ 254/6మూడోసారి చాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న భారత్.దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల సంబరాలు.

## నేడు పోసాని కస్టడీ పిటిషన్‌పై ఆదోని కోర్టు తీర్పు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10

ప్రస్తుతం కర్నూలు జిల్లా జైలులో ఉన్న పోసాని పోసానిపై ఇప్పటి వరకు 16 కేసులు నమోదు హైకోర్టులో పోసాని కృష్ణమురళి క్వాష్ పిటిషన్లు పాలకొండ, భవానీపురం, పాడేరు, విశాఖ, పట్టాభిపురంలో.. నమోదైన కేసులను క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ క్వాష్ పిటిషన్లపై నేడు హైకోర్టులో విచారణ

## సీనియర్లకు చంద్రబాబు ఝలక్!



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి10

ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు చంద్రబాబు ఝలక్ ఇచ్చారు. యనమల రామకృష్ణుడి స్థానాన్ని ఆయనకివ్వకుండా పూర్తిగా పక్కనపెట్టేశారు. మరో సిట్టింగ్ ఎమ్మెల్సీ అశోక్ బాబుకు సైతం అవకాశం ఇవ్వలేదు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు క్రియాశీలకంగా పని చేసిన మరో సిట్టింగ్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుదీ ఇదే పరిస్థితి. టీడీపీలో చేరిన వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి నిరాశే మిగిలింది. ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ, దేవినేని ఉమా మహేశ్వరరావుకూ అవకాశం దక్కలేదు.

## నేటి నుంచి పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 10

ఉ.11 గంటలకు ప్రారంభంకానున్న పార్లమెంట్ సమావేశాలు ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్న పార్లమెంట్ సమావేశాలు ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలనలో మణిపూర్ రేపు మణిపూర్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం బడ్జెట్‌ను నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టే అవకాశం బడ్జెట్ ప్రక్రియ పూర్తి చేయడం, మణిపూర్ బడ్జెట్.. వక్ఫ్ సవరణ బిల్లు ఆవోదంపై దృష్టిపెట్టిన కేంద్రం సుంకాలు,డీలిమిటేషన్,ఓటర్లజాబితా, వక్ఫ్ సవరణ బిల్లు మణిపూర్ అల్లర్లపై నిలదీయడానికిసిద్ధమైన ప్రతిపక్షాలు

## ఎల్లుండి అసెంబ్లీ సమావేశాలకు రాబోతున్న కేసీఆర్




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 10

ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి హాజరవుతారు, తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారు కేసీఆర్ స్థాయి వేరు, వీళ్ళు మాట్లాడే పిచ్చి మాటలు, పనికిమాలిన మాటలు వినడానికి కేసీఆర్ రావొద్దు అనేది ఒక కొడుకుగా నా అభిప్రాయం కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ పార్టీలో ఎవరూ సరిపోరు మీడియా చిట్ చాట్‌లో కేటీఆర్,

## ఢిల్లీలో ధర్నా చేస్తా

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల కోసం అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాను ఢిల్లీకి పదే పదే వెళుతున్నానంటూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. 39 సార్లు కాదు 99 సార్లు హస్తినకు వెళతానని స్పష్టం చేశారు. రాష్ట్రానికి నిధులిప్పిస్తే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సన్మానం చేసేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర నీటి వాటాను పూర్తిగా ఉపయోగించుకునేందుకు వీలుగా మాజీ సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించి ఉంటే ప్రస్తుతం సమస్య వచ్చేదే కాదని అభిప్రాయపడ్డారు. సోమవారం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎల్పీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు బీజేపీకి పూర్తిగా లొంగిపోయారని సీఎం ఈ సందర్భంగా ఆరోపించారు.

## ఎమ్మెల్సీ స్థానాల్లో బలహీన వర్గాలకే పెద్దపీట



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10

టీడీపీ ప్రకటించిన 3 ఎమ్మెల్సీ స్థానాలను బలహీన వర్గాలకే కేటాయించింది. వెనకబడిన వర్గాలను ఆది నుంచి ఆదరిస్తున్న టీడీపీ తాజాగా ప్రకటించిన 3 ఎమ్మెల్సీ స్థానాలను కూడా బీసీ, ఎస్సీ వర్గాలకే కేటాయించింది. 5 ఎమ్మెల్సీ స్థానాలకు గాను పొత్తులో భాగంగా రెండు సీట్లు జనసేన, బీజేపీకి కేటాయించగా మిగిలిన 3 సీట్లకు టీడీపీ అభ్యర్థులను ప్రకటించింది. అందులో రెండు బీసీలకు, ఒకటి ఎస్సీకి టీడీపీ అధిష్టానం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. మూడు ప్రాంతాల్లోంచి ఒక్కొక్కరిని ఎంపిక చేసింది. రాయలసీమలోని కర్నూలు జిల్లాకు చెందిన బీసీ సామాజికవర్గ నేత బీటీ నాయుడుకి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. పార్టీలో మొదటి నుంచీ అంటిపెట్టుకుని ఉన్న బీదా రవిచంద్రకు కూడా పార్టీ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించింది. యువతను ప్రోత్సహించడం, మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో ఎస్సీ సామాజికవర్గం నుంచి శ్రీకాకుళానికి చెందిన మాజీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె కావలి గ్రీష్మకు పార్టీ అవకాశం ఇచ్చింది. టీడీపీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన ముగ్గురు నేతలూ బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన వారిని బట్టి చూస్తే ఆ వర్గాలకు టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యత ఏంటనేది మరోసారి స్పష్టమైంది.

## ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10

పథకాలు అమల్లో డబ్బులు వసూలు చేసే వారిని ఉపేక్షించ కూడదు.సీఎం చంద్రబాబు ప్రభుత్వ సేవల్లో 100 శాతం నాణ్యత ఉండాలి.. అధికారులు, ఉద్యోగుల తీరుపై ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు.కరెప్షన్ అనేది ఒక జబ్బు లాంటిది.. దీన్ని పూర్తిగా నివారించాలి. దేవాలయాల్లో భక్తుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలి. రాష్ట్రంలో వర్క్‌ఫ్రం హోమ్‌ను ప్రోత్సహించాలని భావిస్తున్నాం. మంచి ఫలితాలు సాధించేందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలి సీఎం చంద్రబాబు.

## ప్రణయ్ హత్య కేసు నిందితులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 10

ఏ1 మారుతీరావు (అమృత తండ్రి),
ఏ2 సుభాష్ శర్మ(బిహార్), ఉరిశిక్ష ం 15,000/- -ఫైన్ .
ఏ.3 అస్గర్ అలీ, జీవిత ఖైదీ.ం 10,000/- ఫైన్
ఏ4 అబ్దుల్ భారీ, జీవిత ఖైదీ ం 15,000/- -ఫైన్ .
ఏ5 అబ్దుల్ కరీం, జీవిత ఖైదీ ం 15,000/- -ఫైన్ .
ఏ6 శ్రావణ్ (మారుతీరావు తమ్ముడు), జీవిత ఖైదీ ం 15,000/- .
ఏ 7 శివ (మారుతీరావు కారు డ్రైవర్), జీవిత ఖైదీం10,000/-ఫైన్ .
ఏ8 నిజాం (ఆటో డ్రైవర్). కరీం లిజీవిత ఖైదీం 10,000/- ఫైన్

సాయంతో అస్గర్కు సుపారీ ఇచ్చిన మారుతీరావు 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో ప్రణయ్ ను హత్య చేయించాడు

## సత్యసాయి జిల్లాలో మంత్రి లోకేష్ కు అడుగడుగునా జన నీరాజనం



కదిరి నివాస్ న్యూస్ మార్చి 10

జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్ కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు పుట్టపర్తి విమానాశ్రయం నుంచి కదిరి వస్తుండగా మంత్రి లోకేష్ కు అడుగడుగునా ఘనస్వాగతం ఆయా గ్రామాల్లో ఘనస్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించిన స్థానికులు దారిపొడవునా బాణసంచా కాల్చుతూ అభిమానం చాటుకున్న ప్రజలు కాన్వాయ్ ను ఆపి ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్, ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ

## ఏపీలో ఈ నెల 19వ తేదీన అశోక్ లేల్యాండ్ యూనిట్ ప్రారంభం



కృష్ణా జిల్లా నివాస్ న్యూస్ మార్చ్ 10

ఏపీలోని కృష్ణా జిల్లాలో బాపులపాడు మండలం మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బాడీబిల్డింగ్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 19న మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2018లో అప్పటి ప్రభుత్వం ఎకరం రూ.16.50 లక్షల చొప్పున 75 ఎకరాలు కేటాయించింది. ఇటీవలే పెండింగ్ పనులన్నీ పూర్తికాగా, ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ఈ యూనిట్లో బి ఎస్-6 ప్రమాణాలతో ఏటా 4,800 బాడీలు తయారుచేయగలరు.

# విద్యార్థులు రాత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

## మండల విద్యాధికారి నిజాముద్దీన్



నీవాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లాలో. మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం. ప్రాథమిక పాఠశాల ముడుమాలను మండల విద్యాధికారి నిజాముద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా 3వ,4వ,5వ తరగతి విద్యార్థుల తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం యొక్క నోటు పుస్తకాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. తదనంతరం తెలుగు, ఆంగ్ల పాఠ్యాంశాలను విద్యార్థులతో చదివించి, వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అదేవిధంగా పాఠశాలలలో అమలవుతున్నఏ ఎల్ పైలట్ ప్రాజెక్ట్ , 40రోజుల ప్రణాళిక అమలు, మధ్యాహ్న భోజనం అమలు, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి ఉన్నారు

# పారిశుద్ధ్య కార్మికుడి మృతికి సంతాపం

## -అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



**బొల్లారం: మార్చ్ 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ ప్రాంతం చెందిన నర్సింగ్ రావు ఓల్డ్ బస్తి వయసు 50 సంవత్సరాలు, బొల్లారం గ్రామపంచాయతీ ఏర్పాటైన నుంచి ఇప్పటి మున్సిపాలిటీ వరకు గ్రామాన్ని ఎంతో శుభ్రంగా ఉంచేందుకు విధులు నిర్వహించేవాడు. గత ఐదు రోజులుగా ఆరోగ్యం బాగాలేక ఇంటి దగ్గర ఉన్న నర్సింగ్ రావు ఈరోజు ఉదయం కన్నుమూశాడు. అది తెలుసుకున్న బొల్లారం బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అతని కుటుంబసభ్యులను కలిసి సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబ సభ్యులకు నర్సింగ్ రావు అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది.అలాగే బొల్లారం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతూ ప్రభుత్వ నుంచి రావాల్సిన బెనిఫిట్స్ అన్ని ఆ కుటుంబానికి అందజేయాలని కోరడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బొల్లారం గ్రామాన్ని ఎప్పుడు శుభ్రంగా ఉంచేందుకు కష్టపడి పని చేసేవాడని అందరితో సంతోషంగా కలిసిమెలిసి ఉండేవాడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. నర్సింగ్ రావు మృతి చెందడంతో చాలా బాధాకరం అని అన్నారు.సాటి గ్రామస్థుడిగా ఆయన మృతికి ఆవేదన వ్యక్తం చేశారు.

# బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం నేరడగం గ్రామంలోని పశ్చిమాద్రి సంస్థాన. మఠంలో ఈ.నెల 16 17 18 వ తేదీలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను సిద్ధ లింగ మహస్వామి సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా మఠంలో. విశేష కార్యక్రమాలు సాముహిక వివహాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# స్పష్టత లేని ప్రశ్న పత్రం..

అశ్వారావుపేట : ఇంటర్మీడియట్ ఎగ్జామ్ బోర్డ్ వైఫల్యం లక్షలాది ఇంటర్ విద్యార్థుల భవితవ్యం కు విఘాతం కలిగించేలా ఉంది.ప్రశ్న పత్రం తయారీలో నాణ్యత లేకపోవడం తో నాలుగు మార్కుల ప్రశ్నకు విద్యార్థులు సమాధానం ఇవ్వలేక అయోమయానికి గురయ్యారు.ఒక్క మార్క్ తో అపజయం పాలు అయ్యే అవకాశం ఉన్న పరీక్షలు నియమాలు ప్రకారం విద్యార్థులకు సంబంధంలేని ఇంటర్మీడియట్ ఎగ్జామ్ బోర్డ్ నిర్వాకానికి విద్యార్థులు ఎందరు బలి అవుతారో అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విషయానికి వస్తే ఈ నెల 5 వ తేదీ బుధవారం ప్రారంభం అయిన ఇంటర్మీడియట్ – 2025 వార్షిక పరీక్షలు సోమవారం నాటికి నాలుగు పరీక్షలు ముగిసాయి.ప్రశాంతంగా సాగుతున్నాయన్న తరుణంలో సోమవారం ద్వితీయ సంవత్సరం ఆంగ్ల ప్రశ్నాపత్రం లో ఏడో క్వశ్చన్ గా పై డయాగ్రామ్ లో పై చార్ట్ ప్రశ్న పొందుపరిచారు.దీనికి నాలుగు మార్క్ లు కేటాయించారు.అయితే ప్రశ్నకు పక్కనే ఇచ్చిన గడులు లో అచ్చు(ప్రింట్) నాణ్యత కోల్పోయి ప్రింట్ అవడంతో విద్యార్థులు జవాబులు రాలేకపోయారు. నాలుగు మార్కుల కోల్పోయామే అన్న ఆవేదన తో విద్యార్థులు నిస్సత్తువు గా బయటకు వచ్చారు.

# పేదల విద్యకు పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: వేముల

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు మంజూరి**

**ఎమ్మెల్యే మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన :వేముల సాంబయ్య గౌడ్**



నివాస్ న్యూస్ నర్సంపేట/ నర్సంపేట నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి 200 కోట్లను రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సాంబయ్య గౌడ్. ఈ సందర్భంగా వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా పేదల విద్య పై చిత్తశుద్ధితో ముందుకు పోతుందని భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించి తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చే విధంగా ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయడానికి 200 కోట్ల చొప్పున,55 నియోజకవర్గాల్లో 1100 కోట్లతో నిధులు విడుదల చేస్తూ జీవో విడుదల చేశారని అన్నారు. ఈ యొక్క నిధుల మంజూరు మొదటి విడత లోనే నర్సంపేట నియోజకవర్గానికి మంజూరు కావడానికి కృషి చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు నర్సంపేట నియోజకవర్గంలో గతంలో ఏనాడు నర్సంపేట నియోజకవర్గం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఏ శాసనసభ్యులు తేలేదని అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గతంలో నర్సంపేట నియోజకవర్గంలో మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల నిర్మాణానికి కృషి చేసి నర్సంపేట నియోజకవర్గం లో పేద బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి పాడుపడ్డారని అన్నారు.

# నర్సంపేట నియోజకవర్గంలో బలపడుతున్న బీజేపీ.



**నివాస్ న్యూస్ నర్సంపేట**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నర్సంపేట నియోజకవర్గంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై యువకులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలో చేరికలు....... హర్యనాయక్ తండ(అక్కల్ చెడ గ్రామం) చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు లావుడ్య రాజు,లవుడియా శివ, బదవత్ సంతోష్,భూక్యా నవీన్, మూడు వెంకన్న,బాధవత్ గణేష్,బాధవాత్ వెంకన్న,సంకెళ్ళ ఉప్పాలయ్య,కోరే మల్లయ్య,సంతోష్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్:గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధమేరొప్పుల శేఖర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేవైఎం జిల్లకార్యాదర్శి ఎర్ర రాజు, మురహరీ విజయ్,కాటి హరీష్, కీసరీ సాంబరాజు, పడిదమ్ హరికృష్ణ,కారేడ్ల గణేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న.28 కింటల్లా రేషన్ బియ్యం పట్టివేత.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దేవరకద్ర నుండి కర్ణాటక కు క్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యంను సోమవారం మద్దూర్ పోలీసులు భూనేడు చివర్లో పట్టుకున్నారు వ్యాన్లు దాదాపుగా 28 కింటల రేషన్ బియ్యం ఉన్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు అనంతరం పిడిఎస్ ఓనర్ బుబ్బ శ్రీనివాసులు డ్రైవర్ పరశురాములపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.. వాహనాల్లో పట్టుకున్న 28 కీం టల రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి.

## మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్ యాదవ్.



నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్/నర్సంపేట పదవుల కోసం కాకుండా పార్టీ అభివృద్ధి కోసం... కార్యకర్తల సంక్షేమం కోసం అనేక సంవత్సరాలుగా పాటుపడుతూ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి నియోజకవర్గంలో తిరుగులేని నాయకునిగా గుర్తింపు పొందిన నర్సంపేట శాసనసభ్యులు దొంతిమాధవ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చినప్పుడే ప్రజా నాయకునికి సరైన న్యాయం జరిగినట్లు అవుతుందని మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు వల్లే శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి శతాబ్దాల కాలంగా వరంగల్ జిల్లా లో పార్టీ ప్రతిష్టత కోసం ఎనలేని కృషి చేసిన నాయకుడని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తన సొంత గ్రామంగా భావిస్తూ.. గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడిన ప్రజల నేత దొంతి మాధవరెడ్డి అని తెలుపుతూ.ఆయన సేవలు మరువలేనివని అన్నారు.సర్పంచ్ స్థాయినుంచి డిసిసి ప్రెసిడెంట్ ,ఏఐసీసీ మెంబర్ గా పార్టీ గుర్తించినప్పటికి కెసిఆర్ తొత్తుల నమ్మక ద్రోహంతో పార్టీ 2014 లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి తిరస్కారించినప్పటికి..ఇండిపెండెంట్ గా నర్సంపేట ప్రజల దీవెనలతో, కాంగ్రెస్ కార్యకర్తల కృషితో ఎమ్మెల్యే గా గెలిచి సొంత గూటికే వెళ్లడం ఆయన గొప్పతనం అన్నారు. రాష్ట్రంలోనే ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా గెలిచి సత్తా చాటుకున్న ఏకైక నాయకులు దొంతి అని అన్నారు. కుల, మతాలు,పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి నాయకుని,కార్యకర్తల గుండెల్లో గూడు సంపాదించుకున్న మహా నాయకుడు మాధవ రెడ్డి అని తెలిపారు.నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంత్రి గా అవకాశం ఇస్తామని ఆశ చూపిన మంత్రి పదవిని సైతం తిరస్కరించిన నాయకుడు దొంతి అని అన్నారు.2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో అయన కృషి ఎంతగానో ఉండడం వలన దొంతి మాధవరెడ్డి కి కచ్చితంగా మొదటి లిస్ట్ లోనే మంత్రి అవుతాడని అనుకున్న కార్యకర్తలకు నిరాశే ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి విచ్చేసిన మీనాక్షి నటరాజన్ పెద్ద మనసు చేసుకొని వరంగల్ జిల్లాలో, నర్సంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే దొంతి చేస్తున్న ప్రజాసేవ ను, పార్టీ అభివృద్ధిని ప్రత్యేకంగా గుర్తించి మంత్రి పదవి వచ్చేలా ప్రతిపాదనను ఢిల్లీ పెద్దలకు అందించాలని ఆయన కోరారు.

# సిపిఆర్ చేసి నవజాత శిశువు ప్రాణం కాపాడిన.నర్వ 108 సిబ్బంది

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా :నర్వ మండలంలోని,రాయికోడు గ్రామానికి చెందిన అఖిల' తన మొదటి కాన్పు కోసం నర్వ ప్రభుత్వాసుపత్రికి వచ్చింది తనకు మొదటి కాన్పులో మగ శిశువు ఆస్పత్రిలోనే జన్మించిన తరువాత ఆ నవజాత శిశువు కదలికలు లేకపోవడం, శ్వాస లేకపోవడం, మరియు పుట్టగానే ఏడవకపోవడం తల్లి కడుపులోనే ఉమ్మనీరు మింగడంతో, ఆనవజాత శిశువు చనిపోయిందని భావించిన తరుణంలోనే వెంటనే ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న నర్సు తో పాటు బంధువులు 108 అంబులెన్సుకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నర్వ అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని,అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఆసుపత్రిలో నుంచి అంబులెన్స్ లోకి తీసుకొని, ఈ ఆర్ సి పి డాక్టర్ శివ మరియు మౌనిక సూచనలతో "సి పి ఆర్ " చేస్తూ మరియు నవజాత శిశువుకు ఆక్సిజన్ మరియు మందులు అందిస్తూ, వారి సూచనలతో 108 ఈఎంటి రాజకుమార్ " ప్రథమ చికిత్స " చేయడం వల్ల నవజాత శిశువును బ్రతికించగలిగారని మహబూబ్నగర్ జిల్లా ఆస్పత్రి చిన్న పిల్లల వైద్యురాలు , డాక్టర్ మమతా , నర్వ 108 అంబులెన్స్ సిబ్బందిని బంధువులు, జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ అధికారులు, జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ సిబ్బందిని అభినందించారు



# మక్తల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే 128.వ వర్ధంతి

## అంబేద్కర్ యువజన సంఘం మక్తల్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి 128వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతార జిల్లా నైగాన్ గ్రామంలో పుట్టిన సావిత్రి భాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే ద్వారా విద్య నేర్చుకొని మొట్టమొదటిసారిగా 1848 లో బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి, చదువు చెప్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తి గడించిందన్నారు. మహిళలను అణిచివేసిన మనువాద బ్రాహ్మణిజాన్ని విద్య ద్వారానే రూపుమాపవచ్చని చుట్టూ గ్రామాలలో మరియు దేశవ్యాప్తంగా 52 పాఠశాలలను నెలకొల్పి అన్నివర్గాల బాలికలకు చదువు చెప్పారన్నారు. చఈనాడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతుండడానికి,ఆనాడు సావిత్రిబాయి పూలే చేసిన కృషియే ప్రధాన కారణమని.... దానిలో భాగంగానే నేడు రాజకీయ పదవులను పొందడం,అంతరిక్ష యాత్రలు చేయడం ,విమానాలను,రైళ్లను నడపడం,సైనిక, ఐఎఎస్,ఐపీఎస్, ఉపాధ్యాయ వంటి వాటికి ఎన్నికవడం. .ఇలా అన్ని రంగాలలో రాణిస్తుండటాన్ని మనం చూస్తూనే ఉన్నమన్నారు. అదే విధంగా వారు సమాజంలోని కుల వ్యవస్థకు,పురుషాధిపత్య ఆచారాలకు,కట్టుబాట్లు వ్యతిరేకంగా 1873లో సత్యశోధక్ సమాజం ను ఏర్పాటు చేసి,బాల్య వివాహాలను నిరోధించడం, వితంతు పునర్వివాహాలను జరిపించడం, సతీసాగమనం వంటి దురాచారాలను రూపుమాపేందుకు కృషి చేసి వారి విద్యబుద్దులను సమాజ హితం వైపు మల్లించరాన్నారు. 1877 ఆ ప్రాంతంలో ప్లేగు వంటి భయంకర వ్యాధులు వచ్చి ప్రజలు చనిపోతే ఉంటే వారికి చికిత్స చేయడానికి వెళుతున్న తన తల్లిని దత్తపుత్రుడు యశ్వంత్ కుమార్, అమ్మ వెళ్లవద్దు ... ఆ మహమ్మారి వ్యాధి నీకు వచ్చే అవకాశం ఉందన్నపుడు...ఆమె మాట్లాడుతూ అంటరాని ప్రజలను ఎవరు ముట్టుకోరు అని అలాంటప్పుడు వారికి మనమే వైద్యం చేయడానికి వెళ్ళాలని చెప్పి మరీ, వారికి వైద్యం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి అని, ఆ క్రమంలోనే ఆమెకు అదే ప్లేగు వ్యాధి సోకి చనిపోయినదని...సావిత్రి భాయి పూలే గారే నిజమైన భారతమాత అని ఉద్ఘాటించారు. ఈ ఈనాటికైనా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మనం కూడా వారిలానే సమాజ శ్రేయస్సు కొరకై నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్నారు వారు

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, అధ్యక్షులు పోలప్ప, జ్యోతిరావు పూలే బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్,బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ పాలెం వెంకటయ్య, కేవన్పీఎస్ నాయకులు విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీర్గల్ నాగేష్, రాకేష్,ఆర్టీఐ జిల్లా నాయకులు గొల్లపల్లి నారాయణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోర్ల నరసింహులు, బిహెచ్పిఎస్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, యాదగిరి జిల్లా అధ్యక్షులు మల్లయ్య, స్వేరో రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ సభ్యులు తల్వార్ నరేష్,శ్రీహరి బ్యాగరి,తేజ, రమేష్,మారుతి,అనిల్,గణేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా హాల్స్ లో గోడ గడియారాలు ఏర్పాటు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** అశ్వారావుపేట : పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ నివారణ చర్యల్లో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ విభాగం హాల్ లోకి సెల్ ఫోన్,చేతి గడియారం,షూస్ లు నిరాకరించడంతో పరీక్షార్థులు కు సమయం తెలియక ఇబ్బంది పడుతున్నారు.ఈ విద్యార్థులు అత్యధికులు సమయం తెలియక ఎంత సేపు రాయాలి అనేది తెలియక అయోమయం అయిన సంగతి తెలుసుకున్న ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టింది. ఈ క్రమంలో ప్రతీ పరీక్ష గదిలో గోడ గడియారం ఏర్పాటు తో పాటు ప్రతీ అర్ధగంట కు బెల్ మోగించి సమయం తెలిపే విధంగా ఏర్పాట్లు చేయాలని పరీక్షా కేంద్రాల సీఎస్, డీఓ లకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఆదివారం సిబ్బంది గోడ గడియారాలు ఏర్పాటు చేయించినట్లు అశ్వారావుపేట పరీక్షా కేంద్రాల కస్టోడియన్ డి.నరసింహారావు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నివాస్ న్యూస్ నర్సంపేట**

నర్సంపేట డివిజన్ లోని పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెల్లకూడదని సూచించారు. ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారులి

# ఘనంగా రాసాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



**కూర్మన్నపాలెం, నివాస్ న్యూస్, మార్చి 10**

జీవీఎంసీ 86 వార్డు పరిధిలో గల రాసాలమ్మ కాలనీలో రాసాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికో 13వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 87వ వార్డు వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించిరు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొన్నవారు సీనియర్ నాయకులు ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, మల్ల సూరిబాబు, బండారు గణేష్, ఆలయ కమిటీ సభ్యులు మమ్మి అప్పలనాయుడు, కారు నాయుడు, మేస్త్రి సుబ్బయ్య, రాసాలమ్మ కాలనీ ప్రెసిడెంట్ టీవీ నాయుడు, అనకాపల్లి రవి, ఆకులు నగేష్ బొద్ద రమణ, ఆనంద సాయి,నెల్లూరు శ్రీను, పత్తిపాటి ప్రసాదు, ఐటిఐ శ్రీను, ప్లంబర్ శ్రీనివాస్, నాలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# రామగుండం ఎయిర్పోర్ట్ సాధ్యం కాదు కేంద్రం




**పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ మార్చి 10**

పెద్దపల్లి(డి) రామగుండంలో ఎయిర్పోర్టు ఏర్పాటు చేయాలని స్థానిక ఎం.పీ గడ్డం వంశీ చేసిన ప్రతిపాదనలపై కేంద్రం స్పందించింది. 'ఇక్కడ ఎయిర్పోర్టు ఏర్పాటు సాధ్యం కాదు. చుట్టూ కొండలు, ఎయిర్స్పేస్పై ఐ ఏ ఎఫ్ ఆంక్షలు ఉన్నాయి. ఇక్కడ గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదు. ఒక వేళ ప్రభుత్వం నుంచి వస్తే పరిశీలిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపీకి రిప్లై ఇచ్చారు.

## విద్యార్థుల చేతి గడియారాలు నిరాకరణ..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**అశ్వారావుపేట:పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ నివారణ చర్యల్లో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ విభాగం హాల్ లోకి సెల్ ఫోన్, చేతి గడియారం, షూస్ లు నిరాకరించడంతో పరీక్షార్థులు కు సమయం తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఈ విద్యార్థులు అత్యధికులు సమయం తెలియక ఎంత సేపు రాయాలి అనేది తెలియక అయోమయం అయిన సంగతి తెలుసుకున్న ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టింది. ఈ క్రమంలో ప్రతీ పరీక్ష గదిలో గోడ గడియారం ఏర్పాటు తో పాటు ప్రతీ అర్ధగంట కు బెల్ మోగించి సమయం తెలిపే విధంగా ఏర్పాట్లు చేయాలని పరీక్షా కేంద్రాల సీఎస్, డీఓ లకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఆదివారం సిబ్బంది గోడ గడియారాలు ఏర్పాటు చేయించినట్లు అశ్వారావుపేట పరీక్షా కేంద్రాల కస్టోడియన్ డి.నరసింహారావు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి.



**ములుగు మంగపేట మండలం నివాస్ న్యూస్ మార్చి 10**

సోమవారంరోజు తెలంగాణరాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , ఆదేశాల మేరకు మంగపేట మండలం రాజపేట గ్రామంలోని మసీదు నందు జిల్లా ప్రచార కార్యదర్శి %డ% సింగిల్ విండో డైరెక్టర్ కొడం బాలకృష్ణ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మైల జయరాం రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రంజాన్, లేదా రామాధాన్ ఇస్లామీయా చంద్రమాస పంచాంగం నెల పవిత్ర దైవగ్రంథం ఖురాన్ అవతరించింది రమధాన్ మాసంలోని రమదాన్ పండుగకు మరో పేరు ఈద్ ముల్ పిత్రా ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు పిత్రాజకాత్ దానధర్మాలు చేస్తూ ఉంటారు , అదేవిధంగా పండుగ అనేది ఏ మతానికి సంబంధించింది అయినా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రామదాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో. జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు. తుమ్మల ముఖర్జీ, మాజీ సర్పంచ్ చందర్లపాటి శ్రీనివాస్, పయ్యావుల బాబురావు, వీర్ల రఘునాథ శ్రీను, వీర్ల జయకృష్ణ, చిన్నఅబ్బులు, కర్రీ వేణు, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వాటర్ బాటిల్ మూత మింగి 10 నెలల బాలుడుమృతి



**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ మార్చి 10**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ లో ఉత్కూర్ 9 వ వార్డులో రుద్రాయన్ 10 నెలల బాలుడు వాటర్ బాటిల్ మూత మింగి మృతి. బాలుడు తండ్రి సురేందర్ బెల్లంపల్లిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు.

# ఏపీ అసెంబ్లీమంత్రి నారా లోకేష్ చిట్‌చాట్




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**

ఎమ్మెల్సీలుగా బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇచ్చాం బలహీనవర్గాలపై టీడీపీ చిత్తశుద్ధిని మరోసారి చాటాం యువ మహిళలను ప్రోత్సహించేందుకు గ్రీష్మకు అవకాశం పదవులు రాలేదని ఎవరూ ఆందోళన చెందొద్దు–లోకేష్ పార్టీ కోసం కష్టపడ్డ వారందరికీ పదవులు వస్తాయి అంగన్‌వాడీలకు సంబంధించి 4 సమస్యలు పరిష్కరించాం ఉపాధ్యాయుల సమస్యలను క్రమంగా పరిష్కరించాం–లోకేష్

# మంత్రి స్నేహితురాలుగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా ములుగు డీ డబ్ల్యూ ఓ శిరీష పైన చర్యలు ఉండవా డా జాడి రామరాజు నేత

**ఏటూరునాగారం నివాస్ న్యూస్ మార్చి 10**



మండలకేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి స్నేహితురాలు ములుగు జిల్లా సంక్షమా శాఖ అధికారి కుచన శిరీష చేస్తున్న అవినీతి అక్రమాలపైన ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవాలి కానీ మంత్రి స్నేహితురాలు అయితే అవినీతి అక్రమాలు చేసిన చర్యలు ఉండవ అన్నారు కుచన శిరీష వెంకటాపురం సి డీ పి ఓ గా ఉన్నప్పుడు పార్శికపురం గోదాపురం ఎదిరరంగరాజపురం అద్దె లేకున్నా కొన్ని సెంటర్లు నడవకున్నా అద్దె చెల్లించి నట్టు బిల్లులు చేసుకొని ప్రభుత్వం నే తప్పు తోవ పట్టించిన డీ డబ్ల్యూ వో కుచన శిరీషా పైన ఎందుకు సంబంధిత అధికార్లు చర్యలు తీసుకోక పోవడానికి కారణం ఏమిటో చెప్పాలని అన్నారు అదేవిదంగా మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి అండదండలు ఉండడం వలన ఆడిందే అట పాడిందే పాట అనే విదంగా అంగన్వాడీ టీచర్స్ పైన సీడీపీఓ సూపర్ సుపర్వే జార్లపైన చర్యలు తీసుకోవడం మే లక్ష్యాంగా కక్ష్య పూర్తి గా వ్యవరస్తున్నా డీ డబ్ల్యూ వో పైన తక్షణమే న్యాయ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు అదేవిదంగా ములుగు ఎమ్మెల్యే మహిళ శిశు సంక్షమా శాఖ మంత్రి స్నేహితులు అవినీతి అక్రమాలు చేస్తే చర్యలు తీసుకోకూడదు అని ఎ చట్టంలో ఇంత వరకు పొందపర్చలేదాని అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికార్లు మహిళ శిశు సంక్షమా శాఖ అధికారి పై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చే పడతామని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# 75వ వార్డులో ప్రారంభోత్సవాలు

## శంఖుస్థాపన చేసిన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస రావు



పెదగంట్యాడ, నివాస్ న్యూస్, మార్చి 10 ఈ రోజు ఉదయం 75వ వార్డు కార్పొరేటర్, పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యములో జీవీఎంసీ నిధులతో 75వ వార్డు నెల్లి ముక్కు రామాలయం వద్ద నిర్మించిన మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ మరియు గ్రంథాలయ నూతన భవనాలను గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రారంబించడం జరిగింది.అలాగే 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీ, రజక పేట ప్రజల మంచి నీటి అవసరాలను తీర్చడానికి సుమారు 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కొత్త పైప్ లైన్ వేయడానికి ఆయన చేతుల మీదుగా శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భములో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు 2047విజన్ తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు అని అలాగే 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి తరచూ అధికారులను , నాయకులను కలుస్తూ జీవీఎంసీ లోనే 75వ వార్డును అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నారు అని ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు , 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద రెడ్డి ,గాజువాక నియోజక వర్గ టీడీపీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస రావు కూటమి పార్టీలకు చెందిన నాయకులు విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, 75వ వార్డు టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్, జనసేన అధ్యక్ష కార్యదర్శులు కోన చిన అప్పారావు, జ్యోతి రెడ్డి,బీజేపీ నుండి ములకల పల్లి ప్రకాశ్ , వంశీ, అప్పల నాయుడు,రమణ, పులి శ్రీరామ రెడ్డి, పుష్ప, సరోజీని, అప్పల రాజు, నాయుడు, మొల్లి రమణ,మొల్లి ఆనంద్,రాఘవాచారి, మొల్లి వెంకటేష్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మొదటగా దేవుని పటాలకు పూజలతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఆఖరుగా గ్రంథాలయ మాజీ అధికారిని అమ్మాజీ ని కార్యక్రమములో పాల్గొన్న ఎంఎల్ఏ,కార్పొరేటర్లు కలిసి సన్మానించడం జరిగింది.

# అనారోగ్యంతో ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న అశోక్ ముదిరాజ్‌ను పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్





**అమీన్‌పూర్: మార్చ్ 10 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ ముదిరాజ్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది స్వస్థత చెంది ఇంటికి తిరిగి చేరుకున్న విషయం తెలిసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల ఆరోగ్యమే పార్టీ బలం అని తెలిపారు. ఎప్పుడైనా, ఏ సమస్య వచ్చినా పార్టీ తన నాయకుల వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు.

# భావవ్యక్తీకరణ నైపుణ్యం విజయానికి సోపానం.ఏడీ హేమంత్ కుమార్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**








అశ్వారావుపేట : విద్యార్థికి చదువుతో పాటు చదివిన విషయాన్ని వ్యక్తం చేయడం అవసరం అని,భావవ్యక్తీకరణ నైపుణ్యం విజయానికి సోపానం అని స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జే.హేమంత్ కుమార్ అన్నారు. వ్యవసాయ మహిళా విద్యార్థులకు గోద్రెజ్ ఆగ్రో వెట్,పసిడి పంట ఫౌండేషన్ ఆద్వర్యంలో "ఇక్క" లెర్నింగ్ ఫౌండేషన్ సౌజన్యంతో రెండు రోజులు పాటు కెరీర్ ఓరియంటల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. మొదటి రోజు సోమవారం కార్యక్రమాన్ని హేమంత్ కుమార్ ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

అనంతరం "ఇక్క" లెర్నింగ్ ఫౌండేషన్ కన్సల్టెంట్ ట్రైనీలు బి.వెంకటరమణ,బి.ప్రవళిక,కో – ఆర్డినేటర్ పి.సురేష్ లు విద్యార్థులకు స్వీయ పరిచయం,వ్యక్తిగత సమాచారం రూపొందించడం,సమూహ చర్చలు,ఇంటర్వ్యూలు కు సిద్ధమవడం,లక్ష్యాలు నిర్దేశం,యోగ్యత పరీక్ష లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది ప్రొఫెసర్స్ రమేష్,టి.శ్రావణ్,టి.క్రిష్ణ తేజ్ లు పాల్గొన్నారు.

# తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీ నామినేషన్లు దాఖలు చేసిన కావలి గ్రీష్మ (ఎస్సీ),



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**
బీదా రవిచంద్ర యాదవ్ (బీసీ), బీటీ నాయుడు (బీసీ). అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి పత్రాలు అందచేసిన అభ్యర్థులు. అభ్యర్థులకు మద్దతుగా వచ్చిన నారా లోకేష్, ఇతర నేతలు

# అమెరికాలో మరో తెలుగు యువకుడిపై కాల్పులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 10**
టేనస్సీ లో ఉంటున్న సాయి అనే యువకుడిపై కాల్పులు కార్ పార్కింగ్ చేస్తున్న సమయంలో సాయి పై రెండు రౌండ్ల కాల్పులు జరిపిన దుండగులు కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ సాయిప్రస్తుతం ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స

# దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు

Sri Chaitanya Educational Institutions INDIA
Sri Chaitanya
Educational Institutions

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 10**
ఏపీ, తెలంగాణతో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు చెన్నైలో సోదాలు హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గుర్తింపు ? విద్యార్థుల నుంచి నగదు రూపంలో డబ్బులు తీసుకొని ట్యాక్స్ చెల్లించకుండా ఎగవేసినట్లు ఆరోపణలు విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా సాఫ్ట్వేర్ తయారు చేసుకొని లావాదేవీలు? ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్న శ్రీ చైతన్య ? మాదాపూర్ లోని శ్రీ చైతన్య కాలేజ్ హెడ్ క్వార్టర్స్ లో కొనసాగుతున్న సోదాలు

# ఏపీ సీఎం మర్యాద పూర్వకంగా కలిసిన సోము వీర్రాజు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**
సిఎం చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు.

# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**
ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి. సిఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్. ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్.

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన తర్వాత నేను షాక్‌కు గురయ్యా.మైండ్ బ్లాంక్ అయింది



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**
ఏం మాట్లాడాలో చెప్పలేని షాక్‌లో ఉన్నా నేనెందుకు షాక్ అయ్యానో భవిష్యత్తులో తెలుస్తుంది సమయం వచ్చినప్పుడు మాట్లాడుతా రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ అడిగాను నేను ఢిల్లీ వెళ్లే సమయానికి రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో లేరు – మీడియాతో చిట్ చాట్‌లో జగ్గారెడ్డి

# వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ వాయిదా



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**
కౌంటర్ దాఖలుకు సమయం కోరిన సత్యవర్ధన్ న్యాయవాది విచారణ వాయిదా వేసిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు వంశీని కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ కూడా వాయిదా వంశీ బ్యారక్ మార్చలేమని కోర్టుకు తెలిపిన అధికారులు వంశీ భద్రతరీత్యా బ్యారక్ మార్చలేమన్న అధికారులు అనారోగ్యం కారణంగా వేరే బ్యారక్‌లో ఉంచాలన్న వంశీ

# అనంతపురం నేడు కదిరిలో మంత్రి లోకేష్ పర్యటన.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 10**
లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా.స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న లోకేష్.

## పోలీస్ స్టేషన్లో ప్రేమికుడిపై కత్తితో దాడి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** షాద్ నగర్ : మిస్సింగ్ కేస్ క్లోజింగ్ కోసం వెళ్ళిన నవదంపతులపై పోలీస్ స్టేషన్ లోనే కత్తితో దాడికి పాల్పడిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగు చూసింది. పట్టణానికి చెందిన యువతి యువకులు ప్రేమించుకుని గత నెలలో వివాహం చేసుకున్నారు. అయితే అమ్మాయి తరపు కుటుంబ సభ్యులు అమ్మాయి కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మిస్సింగ్ కేసు వ్యవహారంలో పోలీస్ స్టేషన్ కి వెళ్ళిన ప్రేమికులు పోలీస్ స్టేషన్ రిసెప్షన్ హాల్లో వేచియున్న సమయంలో అమ్మాయి తరపు బంధువులు పోలీస్ స్టేషన్ కి రావడంతో అమ్మాయి బంధువు ఒకరు అబ్బాయిపై కత్తితో గొంతుపై దాడి చేశారు.

# వేంకటేశ్వర స్వామి ఆలయ నగల వివాదం భక్తుల ఆభరణాలు స్వామివారికి చేరేనా?





**నూగూరు వెంకటాపురం నివాస్ న్యూస్ మార్చి 10**
ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నగల వివాదం చర్చనీయాంశంగా మారింది. భక్తుల మన్నతలతో సమర్పించిన 1000 గ్రాముల (1 కేజీ) ఆభరణాలు ఆలయ ధర్మకర్తల కుటుంబ ఆధీనంలో ఉండగా, అధికారులకు కేవలం 220 గ్రాములే స్వాధీనమయ్యాయి. మిగిలిన 800 గ్రాముల నగలు స్వామివారి ఆభరణాలుగా తిరిగి ఆలయానికి చేర్చాలని సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ధర్మకర్తల అక్రమాలు – భక్తుల నమ్మకానికి గండిపడిందా?

ఆలయానికి సంబంధించి గతంలో 100 ఎకరాల భూమి ధర్మకర్త ఎస్.ఆర్.ఆర్. రంగ రాజు కుమారుడు కిరణ్ వర్మ అక్రమంగా అనుభవిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2021లో ప్రధాని నరేంద్ర మోడీ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పిట్టా శ్రీనివాస రెడ్డి వినతిపత్రాలు అందజేశారు. భక్తుల సదుపాయాల కోసం చలువ పందిరి ఏర్పాటు చేయాలని, ఆలయ భూములు రక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వం జోక్యం – ఆలయ నిర్వహణ ప్రభుత్వ ఆధీనంలోకి

ప్రధాని మోడీ, హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆదేశాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ కొనసాగుతోంది. కానీ ధర్మకర్త కుటుంబం వద్ద ఉన్న ఆలయ ఆభరణాలు ఇప్పటికీ తిరిగి రాలేదు.

హెూలీ పౌర్ణమి రోజున స్వామివారికి నగల అలంకారం – భక్తుల ఆకాంక్ష భక్తుల నమ్మకాన్ని నిలబెట్టడానికి 800 గ్రాముల నగలు తిరిగి స్వామివారికి సమర్పించి, హెూలీ పౌర్ణమి రోజున పద్మావతి అలివేలు మంగమ్మ సమేత వేంకటేశ్వర స్వామివారికి అలంకారం చేయాలని పిట్టా శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు.

పిట్టా అప్పల స్వామి రెడ్డి విరాళ భూమి – కోట్లాది ఆదాయం ఎవరి చేతుల్లో?

పిట్టా శ్రీనివాస రెడ్డి తాత పిట్టా అప్పల స్వామి రెడ్డి విరాళంగా ఇచ్చిన 27 ఎకరాల భూమి నుంచి ఇసుక తవ్వకాల ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం వచ్చినా, ఆ మొత్తాన్ని ధర్మకర్త కుటుంబం స్వాహా చేసుకుందా? లేక దేవాదాయ శాఖకు అందించారా? అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ విషయంలో తెల్లపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అధికారుల అవినీతి – దేవుని సొమ్ముపై లెక్కలు స్పష్టత లేదని ఆరోపణలు

దేవస్థానం ఆదాయాన్ని అధికారులు లక్షల్లో చూపిస్తూ, ఖర్చులు వేలల్లో చూపుతున్నారని, దీని వెనుక భారీ అవినీతి దాగి ఉందని పిట్టా శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. "దేవుని సొమ్మును దోచుకున్నవారు స్వామివారి శాపానికి గురవుతారు" అని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వానికి విజ్ఞప్తి – భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలి

ధర్మకర్త శివైక్యం చెందిన నేపథ్యంలో ఆలయ నిర్వహణను నియమ నిష్ఠలతో, చట్టబద్ధంగా నిర్వహించాలని పిట్టా శ్రీనివాస రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెంటనే జోక్యం చేసుకుని, ఆలయ ఆభరణాలు, భూములు రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

భక్తుల ఆశ – ఆలయ ధనాన్ని దేవునికే సమర్పించాలి

ఈ వివాదంపై భక్తులంతా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, ఆలయ ఆస్తులను దేవస్థానం కిందకు తీసుకురావాలని ఆశిస్తున్నారు. స్వామివారి ఆభరణాలు తిరిగి ఆలయానికి రావాలని, దేవుని కళ్యాణోత్సవం మరింత వైభవంగా జరగాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

# దాతల కోసం ఎదురు చూస్తున్న చిట్టితల్లులు... ఎస్ఎంఏ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు.. చికిత్సకు రూ.32 కోట్లు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టేకుల బస్తీకి చెందిన దేవిని కృష్ణవేణి, కల్యాణ్ దాస్ దంపతులకు ఇద్దరు పిల్లలు, కుమార్తె సహస్ర (1) కు, కుమారుడు మహా వీర్ (4)కు వెన్నెముక కండరాల క్షీణత (స్పైనల్ మస్క్యులర్ ఆట్రోఫీ–ఎస్ఎంఏ) వ్యాధి సోకింది అయితే చిన్నారుల చికిత్సకు రూ. 32 కోట్లు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఏం చేయాలో తెలియని దీన స్థితిలో మునిగిపోయిన తల్లిదండ్రులు ఈ వ్యాధి వెన్నుపూసలోని కండరాల బలహీనత, క్షీణతకు దారి తీస్తుంది. దీని ప్రభావంతో ఎక్కు వసేపు నిలుచోలేరు.. నడవలేరు. దీని నివారణకు ఒక్కొక్కరికి రూ. 16 కోట్ల విలువైన ఇంజక్షన్ చేయాలని వైద్యులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న తల్లితండ్రులకు పిల్లల తండ్రి కల్యాణ్ దాస్ హైదరాబాద్లోని ఓ ప్రైవేటు కంపెనీలో కంప్యూటర్ ఆపరేటరుగా పనిచేస్తుండగా.. నర్సింగ్ పూర్తిచేసిన కృష్ణవేణి బెల్లంపల్లిలోనే ఉంటూ పిల్లల సంరక్షణను చూసుకుంటున్నారు కళ్యాణ్ దాసుకు ప్రతి నెల రూ. 11 వేల వేతనం వస్తోందని, పిల్లల మందులకు రూ. 10 లక్షల వరకు అప్పులు చేశామని.. పిల్లలు ప్రస్తుత పరిస్థితుల్లో ఉండాలన్నా ఒక్కొక్కరికి రూ. 6. 50 లక్షల విలువైన సిరప్ చొప్పున ఇద్దరికి రూ. 13 లక్షల విలువైన సిరప్లు వాడాలని సూచించిన వైద్యులు ఎస్ఎంఏ నుంచి శాశ్వతంగా విముక్తి



కల్పించడానికి అవసరమయ్యే ఇంజక్షన్ల కోసం దాత లెవరైనా ముందుకు వచ్చి.. తమ పిల్లలను కాపాడాలని కృష్ణవేణి, కల్యాణ్ దాస్ వేడుకుంటున్నారు. సాయం చేయాలనుకునే దాతలు కృష్ణవేణి ఫోన్ నంబరు 8897494155 ద్వారా సంప్రదించవచ్చు

# కేసీఆర్ అలా చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 10**
బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదన్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా? అని ప్రశ్న పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్న ముఖ్యమంత్రి తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తయి ఉంటే, ప్రస్తుతం నీటి విషయమై ఆంధ్రప్రదేశ్‌తో సమస్యలు తలెత్తేవి కావని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్‌ను గద్దె దించి తాము అధికారంలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పోటీ పరీక్షల ఫలితాలకు, రిజర్వేషన్లకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. మంద కృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని గుర్తించాలని సూచించారు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు




తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీకి వెళతామని, నిధుల కోసం వెళితే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు.

# ఆర్థిక మాంద్యంలోకి అమెరికా? అయినా టారిఫ్లపై తగ్గేదేలే! ట్రంప్ ఫైనల్ ప్లాన్ అదే!

అమెరికా, నివాస్ న్యూస్ ప్రతినిధి :అధికారంలోకి వచ్చీ రాగానే పలు దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తున్న డొనాల్డ్ ట్రంప్ వైఖరితో అమెరికాకే నష్టం జరుగుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన ట్రంప్ చైనాపై 20శాతం సుంకాలను అమల్లోకి తెచ్చారు. దీంతో ఆయా దేశాలు అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించాయి. మెక్సికో, కెనడాలపై విధించిన టారిఫ్‌లను వాయిదా వేసిన ట్రంప్ ఏప్రిల్ 2 నుంచి మాత్రం అన్ని దేశాలపై సుంకాలు అమల్లోకి వస్తాయని చెబుతున్నారు. ట్రంప్ సుంకాలు విధించే దేశాల జాబితాలో భారత్ కూడా ఉంది. ట్రంప్ దూకుడుతో అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రతికూలతను ఎదుర్కొంటోంది. గతవారం అమెరికా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం ప్రభావంతో అమెరికాలో ఇప్పటికే వినిమయం తగ్గింది. గత నెలలో అమెరికా వినిమయ మార్కెట్ రెండేళ్ల కనిష్టానికి పతనమైంది. సుంకాలు అమలులోకి వస్తే ధరలు మరింత పెరుగుతాయనే భయాలు నెలకొన్నాయి.

ట్రంప్– తగ్గేదేలే?

ప్రభుత్వ రంగ విభాగాల్లో లేఆఫ్‌లు కూడా ఆర్థిక అనిశ్చితికి కారణంగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అమెరికా వృద్ధిరేటు 2.4 శాతానికి తగ్గొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అట్లాంటా ఫెడరల్ రిజర్వు మోడల్ కూడా ఈ మేరకు సంకేతాలు ఇచ్చింది. ట్రంప్ మాత్రం తగ్గిదేలేదంటున్నారు. టారిఫ్‌ల కారణంగా ధరలు పెరుగుతాయనే ఆందోళనను తోసిపుచ్చారు. ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశాలను మాత్రం ట్రంప్ తోసిపుచ్చలేదు. అంతిమంగా అమెరికాకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ సుంకాలపై స్పందించారు. ఏప్రిల్ 2 నుంచి పరస్పర సుంకాలు అమల్లోకి వస్తాయన్న ఆయన మనపై ఎంత టారిఫ్‌లు విధిస్తే మనమూ వారి నుంచి అంతే వసూలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఆర్థికమాంద్యం తలెత్తే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఇలాంటి అంచనాలను తాను ఇష్టపడనని చెప్పారు. ఎన్నో సంస్కరణలు చేపడుతున్నామన్న ట్రంప్ అమెరికాలోకి సంపదను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇది చాలా పెద్ద అంశం కావడం వల్ల కొంత సమయం పడుతుందన్నారు.



ఫైనల్ ప్లాన్ అదే!

"వందల బిలియన్ డాలర్లను టారిఫ్‌ల రూపంలో మనం తీసుకుంటాం. అందువల్ల మనం మరింత ధనికులుగా మారతాం. ఆ డబ్బునంతా ఎక్కడ ఖర్చు పెడతామో నీకు తెలియదు. నువ్వు చూస్తూ ఉండు, మేము భారీగా ఉద్యోగాలు కల్పిస్తాం, పరిశ్రమలను తెరుస్తాం. ఇది చాలా గొప్పగా ఉంటుంది." అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

ఆర్థిక మాంద్యం తప్పదా?

సాధారణంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, నిరుద్యోగం పెరిగిపోవడం ఆర్థికమాంద్యానికి దారితీస్తాయి. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. ప్రతీకార సుంకాలు ధరల పెరుగుదలకు దారితీస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ట్రంప్ యంత్రాంగం అంతా బాగానే ఉంటుందని చెబుతోంది. కొవిడ్ 19 కారణంగా 2020లో అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంది. ఆ సమయంలో వ్యాపారాలు మూతపడడం వల్ల ఆర్థిక వ్యవస్థ స్తంభించింది. ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోయారు.

# 'ఆడుదాం ఆంధ్రా' .. వైసిపి ప్రభుత్వంలో రూ.కోట్లు స్వాహా

**అవకతవకలపై నిగ్గు తేలుస్తాం**
**గత ప్రభుత్వ హయాంలో నిధులు దుర్వినియోగం**
**క్రీడల కోసం ఏకంగా రూ.120 కోట్లు కేటాయింపు**
**క్రీడాకారులకు అందని పారితోషికాలు**
**వైసీపీ కార్యకర్తల కోసమే ఈ పోటీలు**
**వాలీబాల్ అంటే తెలియని రోజా పోటీలు నిర్వహించడం విడ్డూరం**
**దీనిపై హౌజ్ కమిటీ వేశాం.. నివేదిక రాగానే చర్యలు**
**అసెంబ్లీలో వివరాలు వెల్లడించిన మంత్రి రాం ప్రసాద్ రెడ్డి**
**ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అసెంబ్లీలో కీలక చర్చ**

**వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా అంటూ ఆ పార్టీ నేతలు యువత జీవితాలతో ఆడుకున్నారని అసెంబ్లీలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు మండిపడ్డారు. ఆట వస్తువులు, బ్రాండ్ అంబాసిడర్ల కోసం రూ.120 కోట్లు కేటాయించామని చెప్పి నిధులను మింగేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంపై చాలా అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. పరికరాలు, ఆట వస్తువులు ఏమైపోయాయో తెలియడం లేదని చెప్పారు. ఆడుదాం ఆంధ్రాపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు కోరారు. వీటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి సమాధానమిచ్చారు. దీనిపై నిగ్గుతేల్చి సభాసంఘానికి నివేదించే అంశాన్ని పరిశీలిస్తామని మండిపల్లి తెలిపారు. ఈ క్రమంలోనే సమగ్ర విచారణ జరిపి ప్రజలకు నిజాలు చెప్పాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.**



అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆడుదాం ఆంధ్ర' పేరుతో గత వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీలలో భారీ స్కాం జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. దీనిపై విచారణకు విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలిచ్చామన్నారు. నివేదిక రాగానే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి.. కాగా అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు టీడీపీ సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తారు.

'ఆడుదాం ఆంధ్ర' పేరుతో విపక్షాలతోనే ఆట : అఖిల ప్రియ

ముందుగా మాజీ మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్ర' అనే పేరుతో గత జగన్ ప్రభుత్వం ఆంధ్రాతోనే ఆడుకుందని, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని కాపాడుతుందని చెప్పారు. ఫుట్‌బాల్‌కు, వాలీబాల్‌కు తేడా తెలియని అప్పటి మంత్రి ఆర్కే రోజా రూ.120 కోట్లతో గేమ్స్ నిర్వహించారని విమర్శించారు. క్రీడాకారుల గుర్తింపు ఎక్కడా జరగలేదని చెప్పారు. మిగతా స్కాంలకు ఈ స్కాంకు చాలా తేడా ఉందన్నారు. మిగతా స్కాంల మాదిరి కాకుండా కళ్ల ముందు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఇందులో అవినీతి జరిగిందని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్ర' నిధులను మిస్ యూజ్ చేశారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా ఫేక్ ఆధార్ కార్డులు తీసుకొని రిజిస్టర్ చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ అన్నారు.

క్రీడాకారులకు డబ్బులు ఇవ్వలేదు

పబ్లిసిటీకి రూ.35 కోట్లు స్టిక్కర్‌లకు, సోషల్ మీడియాకు, హోర్డింగ్‌లకు ఖర్చు చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ ఆరోపించారు. గెలిచిన క్రీడాకారులకు రూ.12 కోట్లు అకౌంట్లలో వైసీపీ ప్రభుత్వం వేయలేదని గుర్తుచేశారు. విశాఖపట్నంలో క్లోజింగ్ సెర్మనీ పెట్టి ముందు రూ. 2 కోట్లు అని ఆ తర్వాత.. మరో రూ.3 కోట్లు శాంక్షన్ చేసి ప్రైవేటు సెక్యూరిటీని పెట్టారన్నారు. విలేజ్ సచివాలయాల్లో 15000 సచివాలయాలు పార్టిసిపేట్ చేస్తే 35 లక్షల మంది చూడటానికి వచ్చారని చెప్పారు. విశాఖపట్నంలో 35 వేల మంది ఆడియన్స్‌తో కార్యక్రమం చేస్తే అప్పటి సీఎం జగన్ రాలేదని చెప్పారు. విశాఖపట్నంలో పార్టిసిపేట్ చేసిన వారు ఎంత మంది అని ప్రశ్నించారు. ఆ వివరాలపై సంబంధిత అధికారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అడిగితే.. వాటిని డిలీట్ చేశారని అధికారులు చెప్పారని అన్నారు. రూ.400 కోట్లు దీనిలో స్కాం జరిగిందని తెలిపారు. దీనికోసం జిల్లాల నిధులను కూడా ఈ కార్యక్రమానికి వాడారని తెలుస్తోందని అఖిల ప్రియ అన్నారు.

క్రీడాకారులకు అవమానం : ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్రా' అనే కార్యక్రమం పెట్టి క్రీడలను అపహాస్యం చేశారన్నారు. ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టేందుకు ఈ కార్యక్రమం తెచ్చారని ఆరోపించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో విజేతలను ప్రకటించి కనీసం లెక్కలు కూడా చూపించలేకపోయారని మండిపడ్డారు. నాణ్యత లేని కిట్లు, క్రీడా పరికరాలు, రవాణా చార్జీలు, భోజన వసతి పేరుతో కోట్లకు పైగా కమీషన్లు దోచుకున్నారని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్రా ' ముగింపు కార్యక్రమాలకు వీఐపీలపేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. సీఐడీ విచారణ ఒక్కరోజు మాత్రమే జరిగిందని తెలిపారు. అధికార పక్షం అవినీతిపై ప్రజల ముందు పెట్టాలని ఎమ్మెల్యే గౌతు శిరీష డిమాండ్ చేశారు.

యువత జీవితాలతో ఆటలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

తెలుగుదేశం పార్టీ రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ,. రాష్ట్ర యువత జీవితాలతో 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్, మాజీ మంత్రి రోజా, శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలు ఆడుకున్నారని విమర్శించారు. వైసీపీ అగ్రనేతల ఆధ్వర్యంలో అవినీతికి బరితెగించారని చెప్పారు. దీనివెనుక తాడేపల్లి ప్యాలెస్ ఉందని విమర్శలు చేశారు. 120 మంది బ్రాండ్ అంబాసిడర్‌లు ఈ క్రీడలకు నియమించారని తెలిపారు. వారు ఎవరు, వారి అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికోట్లు పెట్టి 'ఆడుదాం ఆంధ్ర' కోసం క్రీడాకారులకు కావాల్సిన మెటీరియల్స్ కొన్నారు. అవి ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందితో ఈ ఆటలు ఆడించారని విమర్శించారు. సరిగ్గా ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టే కార్యక్రమం చేశారని మండిపడ్డారు. 'ఆడుదాం ఆంధ్ర' కోసం ఎన్ని టీంలు వచ్చాయి, ఎంత మంది ఆడారు, పారితోషికం ఎంతో చెప్పాలని నిలదీశారు. ప్రజా సొమ్మును కొల్లగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు డిమాండ్ చేశారు

విచారణ జరుగుతుంది : మంత్రి రాం ప్రసాద్ రెడ్డి

దీనిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇస్తూ,. గత జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూ. 119.19కోట్లు కేటాయించిందని.. దానిలో ఖర్చు చేసింది రూ. 119.11 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 47 రోజుల్లో పూర్తిచేశారని చెప్పారు. ఈ మొత్తం నిధులను ఆర్ అండ్ బీ, స్పోర్ట్ శాఖ, జిల్లా కలెక్టర్‌ల ద్వారా ఖర్చు చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కిట్‌ల కోసం రూ.38.55 కోట్లు, టీషర్ట్‌లు, క్యాప్‌ల కోసం రూ. 34.2 కోట్లు, జిల్లా కలెక్టర్‌లు, స్పోర్ట్స్ అకౌంట్స్‌కు రూ.40.93 కోట్లు డిపాజిట్ చేశారని .. దానిలో రూ.21 కోట్లు ఆఫ్ సైటింగ్ చార్జీల కోసం ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. అయితే ఈ ఖర్చులన్నీ కూడా ఫేక్ అని, వాటిపై విచారణ చేస్తున్నామని తెలిపారు

భారీ స్థాయిలో అవినీతి

ప్రైజ్ మనీ కోసం రూ.12.21 కోట్లు 41 రోజుల్లోనే ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాశాఖ మంత్రిగా చెబుతున్నా పేద క్రీడాకారుల భవిష్యత్తుతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుందని విమర్శించారు. ఈ విషయంపై మాట్లాడాలంటే తనకే సిగ్గుగా ఉందని అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 45రోజుల్లోనే విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరైతే దోషులు ఉంటారో వారి పేర్లు బయట పెడుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కల్పించుకుని మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్ర'పై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అయ్యన్న పాత్రుడు అన్నారు.

# పిఠాపురం పవన్ అడ్డా – వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది?: మంత్రి నాదెండ్ల

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి పిఠాపురం పవన్‌కల్యాణ్ అడ్డా అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది? వర్మ అంశం టీడీపీ అంతర్గత వ్యవహారమన్నారు. ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై ఆయన స్పందించారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. పిఠాపురం తెలుగుదేశం సీనియర్ నేత వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం తమకు లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వర్మ పట్ల తమ పార్టీకి ఎప్పుడూ గౌరవం ఉంటుందన్నారు. వర్మకు న్యాయం జరగాలని మనోహర్ ఆకాంక్షించారు. ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు పిఠాపురం మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావ సభ నిర్వహిస్తామని తెలిపారు. పిఠాపురం ప్రజలకు కృతజ్ఞత చెప్పేందుకే దీన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. సభ పూర్తయ్యాక పారిశుద్ధ్య బాధ్యత కూడా తీసుకుంటామన్నారు. పర్యావరణం గురించి ఏ పార్టీ ఇంతలా ఆలోచించదన్నారు.

వర్మ కీలక వ్యాఖ్యలు : సీఎం చంద్రబాబు నిర్ణయానికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానని పిఠాపురం టీడీపీ ఇన్‌ఛార్జి వర్మ అన్నారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన వర్మ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ దక్కకపోవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులుంటాయని చంద్రబాబు నిర్ణయం వెనక పరిస్థితి అర్థం చేసుకుంటానన్నారు. నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం, అటువంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయన్నారు.



ఆ పరిస్థితులను తాము అర్థం చేసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో 23 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో సమస్యలపై పని చేశాం అని గుర్తు చేసుకున్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా గొప్ప అవకాశంగానే భావిస్తానని తెలిపారు. అలాగే యువనాయకుడు లోకేశ్ ఆదేశాలను తాను, తన కుటుంబం, పిఠాపురం నియోజకవర్గం టీడీపీ నాయకత్వం ఎప్పుడూ పాటిస్తామని వెల్లడించారు.

# అమరావతి రుణాలు ఏపీ అప్పుల పరిధిలోకి రావు – స్పష్టం చేసిన కేంద్రం

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థికశాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఏపీ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంటులో స్పష్టం చేసింది. లోక్‌సభలో తిరుపతి వైఎస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక గ్రాంట్స్ : ఏపీ రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలేవీ ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం గ్రాంట్స్ కింద రూ.2,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణాన్ని ఆమోదించడం, సంతకం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహాయం చేసిందని వెల్లడించింది. అమరావతి అభివృద్ధి వేగవంతం : ఏపీ ప్రభుత్వం అనుకున్న విధంగా అమరావతి ప్రభుత్వ సముదాయంలో ముఖ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ రుణంతోపాటు, ఇతర అంశాలు ఉపయోగపడతాయని పేర్కొంది. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయన్న కేంద్ర ఆర్థిక శాఖ, ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా



జరగలేదంది. ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్టంగా రూ.1,500 కోట్లను ప్రత్యేక సాయం గ్రాంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు "కౌంటర్ పార్ట్ ఫండింగ్" సమకూర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగ పర్యవేక్షణ జరుగుతుందని కేంద్రమంత్రి వెల్లడించారు.

# మంగళగిరిలో ఉచిత విద్యుత్ బస్సు సేవలు – ప్రారంభించిన మంత్రి లోకేశ్

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత విద్యుత్ బస్సు సేవలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఎయిమ్స్ ఆసుపత్రి, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తుల కోసం వీటిని ఏర్పాటు చేశారు. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాలని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మంత్రి లోకేశ్ కోరారు. ఆయన విజ్ఞప్తిపై స్పందించిన ఎంఈఐఎల్ ఫౌండేషన్ రూ. 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు అందజేసింది. వీటిలో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్కు నడుస్తుంది. మరో బస్సు మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడి వరకూ నడపనున్నారు. ఎయిమ్స్కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలందించనుంది.

ప్రతీ బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒకసారి ఫుల్ ఛార్జింగ్తో 150 కి.మీ. వరకు నడవగలదని అధికారులు తెలిపారు. ఈ బస్సులలో డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్, రియల్–టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో



భద్రతా ప్రమాణాలు పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సీఎండీ ప్రదీప్, ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. కోటిరెడ్డిలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ వేదికగా గంగానది నీటిపై వాదనను సమర్థించుకున్న కేంద్రం

న్యూఢిల్లీ నివాస్ న్యూస్ ప్రతినిధి గంగానది నీటిపై సోమవారం పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాదనను సమర్థించుకుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఇచ్చిన కొత్త నివేదికను ఉటంకిస్తూ.. ప్రయాగ్‌రాజ్‌లోని గంగానది నీరు స్నానానికి అనువుగానే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెప్పుకొచ్చింది. గంగానది నీటిని శుభ్రం చేసేందుకు 2022–23, 2023–24 మరియు 2024–25లో జాతీయ మిషన్ (ఎన్ఎంసిజి)కి మొత్తం రూ.7,421 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) ఎంపి ఆనంద్ భదౌరియా, కాంగ్రెస్ ఎంపి కె.సుధాకరన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానమిచ్చారు. సిపిసిబి నివేదిక ప్రకారం పర్యవేక్షించిన అన్ని ప్రదేశాలలో పిహెచ్ విలువలు (పిహెచ్), కరిగిన ఆక్సిజన్ (డిఒ), జీవ ఆక్సిజన్ డిమాండ్ (బిఒడి), కొలిఫాం బ్యాక్టీరియా (ఎఫ్‌సి) నగటు విలువలు స్నానానికి



అనుమతించదగిన పరిమితుల్లోనే ఉన్నాయని అన్నారు. ఫిబ్రవరి 3న సిపిసిబి ఒక నివేదికలో కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్‌లోని అనేక ప్రాంతాల్లోని నీటిలో మల కోలిఫాం స్థాయిలు అధికంగా ఉండటం వలన ప్రాథమికంగా స్నానపు నీరు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)కి తెలిపింది. అయితే కుంభమేళాలో నీటి నాణ్యత స్నానానికి అనుకూలంగానే ఉందని, గణాంక విశ్లేషణలో తేలిందని సిపిసిబి ఫిబ్రవరి 28న ఎన్‌జిటికి కొత్త నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. వేర్వేరు తేదీలలో ఒకే ప్రాంతం నుండి మరియు ఒకే రోజున వేర్వేరు ప్రదేశాల నుండి సేకరించిన నమూనాలలో సమాచారం వైవిధ్యం కారణంగా గణాంక విశ్లేషణ అవసరమని సిపిసిబి నివేదిక పేర్కొంది. సేకరించిన నమూనాలు నది విస్తీర్ణం అంతటా మొత్తం నది నీటి నాణ్యతను పూర్తిగా ప్రతిబింబించలేవని పేర్కొంది.

# అమలాపురం జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





అమలాపురం. నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 10:సమాజంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారని, సృష్టి మనుగడకు కారణమైన మహిళ మహిళా శక్తితో ఆత్మవిశ్వాసంతో ఓర్పుతో నేర్పుతో సమాజానికి ఉపయోగపడాలని ,మహిళలు ఎటువంటి కిష్ట సమయంలోనైనా ఇంటిని సమాజాన్ని ముందుకు నడిపించగల సత్తా కలిగి ఉన్నారని అమలాపురం ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ అనూష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమలాపురం లో ఈదరపల్లి లో గల జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మహిళ సదస్సులో డాక్టర్ అనూష ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ జి. కవిత మాట్లాడుతూ సమాజంలో మహిళను గౌరవించే సంప్రదాయం మన ఇంటి నుండి ప్రారంభం కావాలని మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మవిశ్వాసం ఆత్మాభిమానం కలిగి ఉండి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాలని ఆమె కోరారు. మహిళా సదస్సుకు జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముమ్మిడివరం మదర్ థెరీసా మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు మెండి కమల ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మెండి కమలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ మహిళల్లో చైతన్య తీసుకురావడానికి సేవా భావాన్ని పెంచడానికి ప్రతినెలాసేవా కార్యక్రమాలు నడక పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండల లీడర్ సెల్ అధారిటీ ప్యానెల్ అడ్వకేట్ కే .శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా శక్తి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ జి .శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 20 మంది మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో నడిపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బి.వి.వి సత్యనారాయణ,బులిటెల్ ఎడిటర్ జాలీ వాకర్ నడక కవి నల్లా నరసింహమూర్తి, కోశాధికారి కడలి సత్యనారాయణ ముమ్మిడివరం మహిళా క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అత్తిలి లక్ష్మీప్రసన్న, ట్రెజరర్ మెండి మున్ని ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే



పీలేరు (అన్నమయ్య) నివాస్ న్యూస్ ప్రతినిధి మహిళలపై జరిగే దురాచారాల నిర్మూలన కోసం పోరాడిన క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే అని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పీలేరులోని బాస్ ఆఫీసులో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆమె వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు బాస్ నాయకులతో కలిసి సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గపు చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి, భారత మహిళా తొలి ఉపాధ్యాయిని పూలే అని కొనియాడారు. అంతేకాకుండా ఆమె బాల్య వివాహాలు, సతీసహగమనం, అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు విరోచిత పోరాటం సాగించారని, వితంతువుల పునర్వివాహానికై తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి పోరాడారని గుర్తు చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ఏర్పాటుచేసి, ఆ పాఠశాలకు భారతదేశంలోనే తొలి ఉపాధ్యాయురాలుగా పని చేశారని అన్నారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే- సావిత్రిబాయి పూలే దంపతులు శూద్రుల కోసం, మహిళల కోసం అనేక పాఠశాలలు స్థాపించి బహుజన వర్గాల్లో వెలుగులు నింపి వారి అభివఅద్ధికి తోడ్పాటు అందించారన్నారు. రైతులు, కార్మికుల మహిళా హక్కుల కోసం అన్ని రంగాల్లో సమానత్వం కోసం సమరం చేసిన క్రాంతి జ్యోతి మాతా సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. సమాజసేవలో తరించిన ఆమె ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తూ, ఆమె కూడా ఆ వ్యాధి సోకి తుదిశ్వాస విడిచారని చెప్పారు.

# సత్య ప్రతాప్ కు పీహెచ్ డి డాక్టరేట్





అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 10 “.:డా.గుడాల సత్య ప్రతాప్ పునరుత్పాదక ఇంధనం మరియు కృత్రిమ మేధస్సు రంగంలో చేసిన విశేష కృషికి గాను మలేషియాలోని లింకన్ విశ్వవిద్యాలయం నుండి ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ యొక్క ప్రతిష్టాత్మక డిగ్రీని ప్రదానం చేశారు.”సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,గ్రీన్ టెక్నాలజీస్‌తో రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ సిస్టమ్స్ డిజైన్,అనాలిసిస్” పేరుతో అతని సంచలనాత్మక పరిశోధన,ఆధారిత ఆప్టిమైజేషన్ మరియు గ్రీన్ టెక్నాలజీలను పునరుత్పాదక ఇంధన వ్యవస్థల్లోకి చేర్చడానికి వినూత్న పద్ధతులను అన్వేషిస్తుంది.డా.ప్రతాప్ యొక్క పని శక్తి ఉత్పాదనలో సామర్థ్యం, ??విశ్వసనీయత మరియు స్థిరత్వాన్ని పెంపొందించడం,ప్రపంచ శక్తి సవాళ్లను పరిష్కరించడంలో మరియు కార్బన్ పాద ముద్రలను తగ్గించడంలో సహాయ పడటం లక్ష్యంగా పెట్టుకుంది.అధునాతన గణన నమూనాలు మరియు నిజ-సమయ అనుకరణల ద్వారా, అతని పరిశోధన అల్గారిథమ్‌లు ఎలా చేయగలదో విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది,శక్తి డిమాండ్‌లను అంచనా వేయడం,వనరుల వినియోగాన్ని అనుకూలపరచడం,గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపరచడం.అతని పరిశోధనలు సౌర మరియు గాలి వంటి పునరుత్పాదక ఇంధన వనరులను నిర్వహించే విధానంలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి,ఇది తెలివిగా,మరింత అనుకూల శక్తి పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు,డాక్టర్ గుడాల సత్య ప్రతాప్ తన కృతజ్ఞతలు తెలుపుతూ”ఈ ప్రయాణం సవాలుతో కూడుకున్నది మరియు ప్రతిఫలదాయకం.నా పిహెచ్‌డి సాధనలో నాకు లభించిన తిరుగులేని మద్దతు, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహాన్ని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.నా గైడ్‌లు,కైట్ గ్రూప్ సహోద్యోగులు,స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు నా పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.డా.ప్రతాప్ యొక్క విశేషమైన విజయం పునరుత్పాదక శక్తి యొక్క పెరుగుతున్న రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూల సాంకేతిక పురోగతిని సృష్టించడంలో కృత్రిమ మేధస్సు యొక్క పాత్రను బలపరుస్తుంది,ఐదేళ్లపాటు కఠినమైన పరిశోధనలు మరియు అకడమిక్ సాధన లకు అంకితం చేసిన తర్వాత,అకడమిక్ ఎక్సలెన్స్‌కి పరాకాష్ట అయిన ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి సాధించినందుకు,నేను థ్రిల్‌గా ఉన్నాను.ఈ అద్భుతమైన ప్రయాణం నాకు నైపుణ్యం, విజ్ఞానం, ఆవిష్కరణల పట్ల మక్కువతో సన్నద్ధ మయ్యిందని ప్రతాప్ తెలిపారు,కౌలాలంపూర్, మలేషియా,లింకన్ యూనివర్సిటీ కాలేజ్,మలేషియా, ప్రొఫెసర్ నార్మన్ మాడ్సెన్, ఛాన్సలర్,ప్రొఫెసర్ డాక్టర్ అమియా భౌమిక్, ప్రెసిడెంట్ మరియు వైస్ ఛాన్సలర్,డాటుక్ డాక్టర్ హజ్జా బీబీ ఫ్లోరిన అబ్దుల్లా,,ఛాన్సలర్ ప్రొఫెసర్ దివ్య మిధుం చక్రవర్తి,సెంటర్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ డైరెక్టర్,డా. మియాన్రథన్ జనరన్స్,ఏఐ కంప్యూటింగ్ మరియు మల్టీమీడియా.డా,సత్య ప్రతాప్ గుడాల,అతని అత్యుత్తమ విద్యా విషయక విజయాలకు గుర్తింపుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ప్రదానం చేసిందన్నారు.

# పూల్ సైడ్ స్వర్గం చూపిస్తున్ననటి



తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. జాదుగాడు చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత నాగశౌర్య సరసన నటించింది. బెల్లంకొండ స్పీడున్నోడు లోనూ సోనారికా నటించింది. ఈడోరకం ఆడోరకం లో మంచు హీరోతో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. నిజానికి ఈ బ్యూటీ ఆరంభం టీవీ సీరియళ్లతో పాపులరైంది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఓటీటీలో అవకాశాలొస్తున్నాయని కథనాలొచ్చాయి. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా ఈ బ్యూటీ బికినీ ట్రీట్ యువతరంలో చర్చగా మారింది. అద్భుతమైన ఆనందాలతో పూల్ సైడ్ ప్యారడైజ్ అంటూ అందమైన బ్లూ స్విమ్ సూట్ ఫోటోగ్రాఫ్స్ ని షేర్ చేసింది. పూల్ లో ఈతకు వెళుతున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.. సోనారిక స్లైస్-ఆఫ్-లైఫ్ సిరీస నో కిడ్డింగ్ లో నటించిన సోనారిక కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ%-%లో నటించింది. లక్నో బ్యూటీ సోనారికకు బిజినెస్ మేన్ వికాష్ పరషార్ తో ఇంతకుముందు నిశ్చితార్థమైంది. ఈ జంట ఫోటోలు కూడా అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తొమ్మిదేళ్ల ప్రేమాయణం తర్వాత సోనారిక తన చిరకాల ప్రియుడు వికాస్ పరాశర్‌ను 2024 ఫిబ్రవరి 18న వివాహం చేసుకుంది. రణతంబోర్‌లోని నహర్‌గఢ్ ప్యాలెస్‌లో హిందూ సాంప్రదాయంలో ఈ జంట వివాహం జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.

# విలన్లకే భయం పుట్టించే అర్జున్ సర్కార్ అర్జున్ సర్కార్




అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని ప్రతీ సినిమాతో కూడా డిఫరెంట్ కంటెంట్ తో సర్ ప్రైజ్ చేస్తున్నాడు. ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో ఒక కొత్త పాయింట్ ఉండాల్సిందే. అయితే ఈసారి హిట్ 3లో నాని ఎంచుకున్న పాత్ర ఊహాలకందని ఊచకోత తరహాలో ఉన్నట్లు అనిపిస్తోంది. అర్జున్ సర్కార్ అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. అతని లుక్, బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్ మొత్తం కొత్తగా ఉన్నాయి. నేడు నాని పుట్టినరోజు సందర్భంగా రిలీజైన టీజర్‌లో నాని ఊచకోత అంటే ఏంటో చూపించాడు. కాశ్మీర్ బ్యాక్ డ్రాప్స్, టెర్రర్ అలాగే మర్డర్ మిస్టరీ లాంటి అంశాలు గట్టిగానే ఉన్నట్లు అర్థమవుతుంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి హిట్ సీరీస్ ను యాక్షన్ బ్యాక్ డ్రాప్ గట్టిగానే ప్లాన్ చేసినట్లు అర్థమవుతుంది. ఇక అతని లాటికి దొరికితే విలన్స్ కు కష్టమే అన్నట్లు క్యారెక్టర్ ను హైలెట్ చేశారు. మొదటి సారి చూసిన వెంటనే, నాని స్క్రీన్ ప్రెజెన్స్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. తెల్లటి సూట్, బ్లాక్ బో టై, చేతిలో రక్తం అంటిన కత్తి ఈ లుక్ చూసినవాళ్లలో వణుకు పుట్టించేలా ఉంది. నాని ఈ సినిమాలో విలన్లను తరిమికొట్టడమే కాదు, వాళ్లు అనుకున్నది కన్నా పదింతలు భయంకరంగా బదులిచ్చే పోలీస్‌గా మారాడు. టీజర్‌లో నాని వేసే ప్రతి స్టెప్, చూపించే ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఒక రేంజ్‌లో ఉంది. ప్రత్యేకంగా ఫైట్ సీక్వెన్స్ అయితే ఈ సినిమాలో హైలైట్‌గా నిలిచేలా ఉంది. నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేయడం, విలన్లను చూస్తూ సరిగ్గా స్మైల్ ఇస్తూ దాడి చేయడం, టీజర్ మొత్తాన్ని హై ఓల్టేజ్ స్థాయిలో ఉంచింది. హిట్ 3 కేవలం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మాత్రమే కాదు, ఒక బ్రూటల్ యాక్షన్ మూవీ అని చెప్పకనే చెప్పింది. హిట్ ఫ్రాంచైజ్‌లో ఇదే మోస్ట్ వయలెంట్ చాప్టర్ అని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత హార్డ్ హిట్టింగ్‌గా తీసుకువచ్చినట్లు అర్థమవుతోంది. హిట్ 1, 2లతో పోలిస్తే, ఈ సినిమాలో యాక్షన్ కూడా డబుల్ అయింది. ఒక కేసును చేదించడంలో అర్జున్ సర్కార్ ఎంతవరకు వెళ్తాడో, ఎంత కఠినంగా వ్యవహరిస్తాడో టీజర్ చూపిస్తోంది. ఈ సినిమాను ప్రశాంతి త్రిపిర్నేని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ప్రతి షాట్‌లోనూ గ్రాండ్‌నెస్ కనిపిస్తుంది. టీజర్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ అన్ని హై క్వాలిటీ టెక్నికల్ వర్క్‌ను ప్రతిబింబిస్తున్నాయి. నాని హిట్ 3లో అందించే థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ వేరే స్థాయిలో ఉంటుందని చెప్పవచ్చు. ఇక హిట్ 3 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఇక టీజర్ కంటే సినిమా ఇంకెంత వయలెంట్‌గా, థ్రిల్లింగ్‌గా ఉండబోతుందో చూడాలి.

# అనుపమ ఫ్యాన్స్ అప్సెట్ లో ఉన్నారెందుకు..?



మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. చేస్తున్న సినిమాలు కూడా ఆమె స్థాయికి తగినవి కాదని కూడా ఆమె ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే మంచి సినిమాలు చేసింది. అంతేకాదు అప్పట్లో కాస్త బొద్దుగా కనిపించిన అమ్మడు ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే స్లిమ్ గా అవ్వాలన్నది తన ఆలోచనో లేదా ఎవరైనా సలహా ఇచ్చారో కానీ అమ్మడు ఎప్పుడైతే స్లిమ్ గా మారిందో ఆమెకు ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. ఆశించిన పాత్రలు రాక చేసేది ఏమి లేక వచ్చిన సినిమాలనే చేస్తుంది అనుపమ. తెలుగులో రవితేజ లాంటి స్టార్స్ తో ఛాన్స్ అందుకున్నా లక్ కలిసి రాలేదు. ఇక తమిళ్ లో అమ్మడు యువ హీరోల సరసన నటిస్తుంది. లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించింది అనుపమ. అందులో అనుపమ ఫస్ట్ హాఫ్ వరకు హీరోయిన్ గా కనిపించినా సెకండ్ హాఫ్ అది సపోర్టింగ్ రోల్ లా అనిపిస్తుంది. అనుపమతో పాటు ఈ సినిమాలో నటించిన కయదు లోహర్ స్క్రీన్ ని ఎట్రాక్ట్ చేసింది.

నివాస్ న్యూస్ సినిమా

# ఆ మూడు సినిమాలతో యష్ గేమ్ ఛేంజ్?



కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. రొటీనిటీని బ్రేక్ చేయడమే హీరోయిజం ఈరోజుల్లో. అలాంటి రొటీనిటీని బ్రేక్ చేసాడు కాబట్టే ప్రభాస్ ని ప్రపంచం గుర్తుంచుకుంది. అతడిని పాన్ ఇండియన్ స్టార్ ని చేసి నెత్తిన పెట్టుకున్నారు జనం. కన్నడ ఇండస్ట్రీ నుంచి యష్ అలాంటి గుర్తింపు సంపాదించాడు. బాలీవుడ్ టాలీవుడ్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ కన్నడ ఇండస్ట్రీ నుంచి కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 చిత్రాలు సాధించిన ఘనవిజయాలు సర్వత్రా ఆసక్తిని పెంచాయి. ఒకే ఒక్క కేజీఎఫ్ కన్నడ సినిమా గురించి జాతీయ స్థాయిలో చర్చించుకునేలా చేసింది. కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. 2018లో ‘కేజీఎఫ్ : చాప్టర్ 1’ విడుదలైన తర్వాత యష్ పాన్-ఇండియా స్టార్ గా ఆవిర్భవించాడు. అతడు తన నటనతో అందరి మనసులు గెలుచుకున్నాడు. కన్నడ ఇండస్ట్రీకి అతి పెద్ద పాన్ ఇండియన్ ఆశా ద్వీపంగా కనిపించాడు. జాతీయ వేదికపై అంతగా గుర్తింపు లేని కన్నడ ఇండస్ట్రీకి రాకింగ్ స్టార్ యష్, ప్రశాంత్ నీల్ వల్ల గుర్తింపు వచ్చిందనడంలో సందేహం లేదు. ఈ కీర్తిని మరింత ఎత్తులకు చేర్చడానికి యష్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాడు. కేజీఎఫ్ , కేజీఎఫ్ 2 తర్వాతా యష్ తెలివైన అడుగులు వేస్తున్నాడు. అతడు టాక్సిక్, రామాయణం లాంటి వైవిధ్యమైన సినిమాలను ఎంపిక చేసుకున్నాడు. కేజీఎఫ్ తో వచ్చిన సూపర్‌స్టార్‌డమ్ ను కిందికి లాక్కెళ్లే ప్రాజెక్టులను అతడు ఎంపిక చేయలేదని ఈ లైనప్ చెబుతోంది. అతడు నటిస్తున్న టాక్సిక్, రామాయణం ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాల జాబితాలో ఉన్నాయి. టాక్సిక్, రామాయణం తర్వాత కేజీఎఫ్ 3 కోసం ప్రణాళికలు రచిస్తున్నాడు. యష్ బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా కొత్త సినిమా అవకాశాలను కూడా అన్వేషిస్తున్నాడు. అతడి ఎంపికలు ప్రత్యేకమైనవి. భారతీయ సినిమా పరిధులను విస్తరింపజేసే ఆలోచనలు యష్ కు ఉన్నాయి. బాక్సాఫీస్ గణాంకాలకు మించి, అతని ప్రయాణం అభిరుచి, పట్టుదల గురించి ఇప్పుడు ప్రతి ఒక్కరూ చర్చిస్తున్నారు. యష్ భవిష్యత్ లో రాజమౌళి, లక్ష్మణ్ ఉటేకర్ (చావా, యూరి చిత్రాల దర్శకుడు) వంటి దర్శకులతో పని చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. సరిహద్దులు దాటి ప్రణాళికల్ని విస్తరించడం ఎలానో యష్‌కు తెలుసు.